క్లుప్తంగా

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

కొత్తపట్నం: మండల స్థాయి క్రీడా పోటీలను కొత్తపట్నంలోని బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు హైస్కూల్ హెచ్ఎం పాలేటి సుబ్బారావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–11, 14, 17 బాలబాలికలకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. మండలంలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్, ప్రైవేటు, అన్ ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని కోరారు. మండల స్థాయిలో గెలిపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు కొత్తపట్నం హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్, మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కో–ఆర్డినేటర్ డి.సాయికిషోర్ (9177382350, 7659888267)ను సంప్రదించాలని సూచించారు.

నేడు పాల రైతుల రుణమేళా

కొత్తపట్నం: మండలంలోని ఈతముక్కల పశువైద్యశాల పరిధిలోని పాల రైతులకు మంగళవారం ఉదయం 10 గంటలకు రుణమేళా నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారిని టి.అనూషా తెలిపారు. పీడీసీసీబీ సిబ్బంది, డీఆర్డీఏ సిబ్బంది, పశువైద్యాధికారులు హాజరవుతారని చెప్పారు. పాల రైతులకు రుణ సదుపాయం కోసం, వారికి లోను రూపంలో నగదు ఇచ్చేందుకు రుణమేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలను సమావేశంలో వివరిస్తారని, పాల రైతులు రుణమేళాకు తప్పనిసరిగా హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

దర్శి: మండలంలోని చందలూరు గ్రామంలో లక్ష్మీచెన్నమల్లేశ్వరస్వామి, పార్వతీదేవి అమ్మవారి సమేత శివుని ఆలయ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

- ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో యథావిధిగా తిరిగిన బస్సులు
- ఎప్పటిలాగే సాగిన వాణిజ్య సంస్థల కార్యకలాపాలు
- రద్దీగా మార్కెట్లు
- అక్కడక్కడా షాపులు మూసివేయించేందుకు టీడీపీ శ్రేణుల యత్నాలు


ఒంగోలు ట్రంకురోడ్డులో తెరిచి ఉన్న దుకాణాలు

బంద్.. శూన్యం

ఒంగోలు టౌన్: స్కిల్‌డెవలప్‌మెంట్ స్కాం కేసులో టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా సోమవారం టీడీపీ తలపెట్టిన బంద్ ప్రభావం ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో ఎక్కడా కనిపించలేదు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో ఏంచేయాలో పాలుపోని టీడీపీ నాయకులు నామమాత్రపు నిరసనలతో సరిపుచ్చారు. ఒంగోలు నగరంలో ఆర్టీసీ బస్సులు యథావిధిగా తిరిగాయి. వ్యాపార సంస్థలన్నీ తెరిచే ఉన్నాయి. కొన్ని విద్యాసంస్థలు మినహా అత్యధికశాతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కొనసాగాయి. నగరంలోని ప్రధాన రహదారుల్లో ఆటోలు, ఇతర వాహనాల రద్దీ కనిపించింది. గాంధీరోడ్డు ఎప్పటిలాగే కిక్కిరిసింది. కొందరు టీడీపీ నాయకులు, కార్యకర్తలు దుకాణాలను బలవంతంగా మూసివేయించేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. టీడీపీకి చెందిన కార్పొరేటర్ రవితేజ, కార్యకర్తలు బండ్లమిట్టలో దుకాణాల షట్టర్లు మూసివేయించగా, అతను వెళ్లిపోగానే తెరిచి వ్యాపారాలు నిర్వహించుకున్నారు.

ముస్లిం యువకుడిపై దాడి...

ఒంగోలు నగరంలోని దోవలపాలెంలో వెల్డింగు దుకాణం తెరిచి ఉంచడంతో కొందరు టీడీపీ కార్యకర్తలు ఆ దుకాణం నిర్వాహకుడు షేక్ ఇనాయతుల్లాపై దాడికి పాల్పడ్డారు. మూకుమ్మడిగా దాడి చేసి అతన్ని దుకాణంలోకి నెట్టేసి బయటి నుంచి షట్టర్ వేసి వెళ్లిపోయారు. దీనిపై పలువురు ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ, జనసేన నాయకులు ఎక్కడా కనిపించలేదు.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో...

ఒంగోలు రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ బంద్‌కు స్పందన కరువైంది. కొన్ని గ్రామాల్లో పాఠశాలల బస్సులను టీడీపీ శ్రేణులు నిలిపివేయగా, ఆర్టీసీ బస్సులు, ఆటోలు యథావిధిగా తిరిగాయి.

మద్దిపాడులో 9 మంది అరెస్టు...

మద్దిపాడు: మద్దిపాడులో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు బంద్ పాటించాలని ప్రయత్నించగా, అతనితో పాటు మరో 8 మందిని స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. మధ్యాహ్నం అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. మండలంలో బంద్ ప్రభావం అంతగా కనిపించలేదు. అన్నిరకాల కార్యకలాపాలు కొనసాగాయి.

ఇలపావులూరులో ఏడుగురిపై కేసులు, చీమకుర్తిలో 24 మంది అదుపులోకి...

చీమకుర్తి: చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లో బంద్ నామమాత్రంగా కూడా జరగలేదు. చీమకుర్తి మండలంలో టీడీపీకి చెందిన 24 మంది నాయకులను ఎస్సై రామిరెడ్డి ముందు జాగ్రత్తగా అదుపులోకి తీసుకుని సాయంత్రం వదిలిపెట్టారు. ఇలపావులూరులో కొంతమంది రోడ్డును బ్లాక్ చేసి టైర్లను దహనం చేయగా, ఏడుగురిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. అంతకుమించి రెండు మండలాల్లో బంద్ ప్రభావం కనిపించలేదు. ఆర్టీసీ బస్సులు, దుకాణాలు రోజులాగే నడిచాయి.


రోడ్డుపై దామచర్ల హంగామా


డీఎస్పీని నెట్టేసిన టీడీపీ కార్యకర్త


వన్‌టౌన్ సీఐతో వాదులాడుతున్న టీడీపీ కార్యకర్త


బస్సుల రాకపోకలతో ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్

గంగాడ సుజాతకు పరామర్శ


గంగాడ సుజాతను పరామర్శిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి


మేయర్ గంగాడ సుజాతను పరామర్శిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

ఒంగోలు: నగర మేయర్ గంగాడ సుజాతను ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితోపాటు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ శింగరాజు మీనావెంకట్రావు తదితరులు పరామర్శించారు. ఇటీవల గంగాడ సుజాత మాతృమూర్తి గంగాడ సంగమ్మ (మేరీ) కన్నుమూశారు. ఈ నేపథ్యంలో గంగాడ సుజాత తల్లితో తనకు ఉన్న అనుబంధాన్ని తలచుకుంటూ కన్నీటిపర్యంతం అయ్యారు. ఈ సందర్భంగా గంగాడ సుజాతకు బాలినేని, మాగుంటలు ధైర్యంగా ఉండాలని పేర్కొంటూ సంగమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

శిద్దా సుధీర్‌కు శుభాకాంక్షలు

ఒంగోలు: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్‌కు వినుకొండకు చెందిన పలువురు వ్యాపారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చందోలు మల్లిఖార్జున, పెండ్యాల పుల్లారావు, లింగరాజు, సతీష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.


శిద్దా సుధీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వినుకొండ వ్యాపారులు

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

ఒంగోలు రూరల్: మండలంలోని 18 గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఒంగోలు ఎంపీడీవో పి.అజిత సోమవారం సందర్శించి నిశితంగా పరిశీలించారు. ఆయా గ్రామాల వీఆర్వోలు, కార్యదర్శులతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. గ్రామ జనాభా, కొత్తగా చేరిన ఓటర్లను కలుపుకుని పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేయాలి, అందుకు అవసరమైన మౌలిక, ప్రాథమిక సౌకర్యాలను పరిశీలించారు. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా కొన్ని పాఠశాలలను రీ–మోడలింగ్ చేయడం వలన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. అదే సమయంలో రెండో దశ నాడు–నేడు కార్యక్రమాలు జరుగుతున్న పాఠశాలల్లో తప్పనిసరిగా వికలాంగులు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు స్లాట్‌లు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయా హెచ్ఎంలను ఆదేశించారు. రెండోదశ పనులు జరుగుతున్న పాఠశాలల్లో ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని హెచ్ఎంలను ఎంపీడీవో అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం డీఎల్‌వోలతో మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల తర్వాత సర్వే ఏ విధంగా నిర్వహించింది అడిగి తెలుసుకున్నారు. ఒక ఓటర్‌కు మరో చోట ఓటు ఉండరాదనే నిబంధనను కచ్చితంగా డీఎల్‌వో పాటించాలని సూచించారు. ఒంగోలు తహసీల్దార్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సూచనమేరకు విధులు నిర్వర్తించాలని, లోపాలకు తావులేకుండా డీఎల్‌వోలు విధుల్లో పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో ఆదేశించారు. ఎంపీడీవో వెంట ఒంగోలు ఈవోఆర్డీ మారెడ్డి రమణమ్మ, ఎలక్షన్ డీటీ, వీఆర్‌వోలు జగదీష్‌బాబు, శ్రీనివాసమూర్తి, బెనర్జీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


కరవది హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఒంగోలు ఎంపీడీవో పి.అజిత

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం


బల్క్ మిల్క్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


మల్లవరంలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- మల్లవరంలో ప్రభుత్వ భవనాలు ప్రారంభం

పొదిలి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పొదిలి మండలంలోని మల్లవరంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా స్థానిక నాయకులైన మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడి, మాజీ ఎంపీపీ యర్రమూడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ రెడ్డెబోయిన సుబ్బయ్య, వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను, రూ.15.74 లక్షలతో నిర్మించిన బల్క్ మిల్క్ సెంటరు, రూ.16 లక్షలతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీలను ఎమ్మెల్యే ప్రాంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

ఒకే ప్రాంగణంలో ఐదు ప్రభుత్వ నూతన భవనాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సేవలందించడం శుభపరిణామం అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అర్హులందరికీ పథకాలు అందిస్తూ సంక్షేమ పాలన కొనసాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఈఓఆర్డీ రాజశేఖర్, ఉప్పలపాడు, ఉన్నగురువాయిపాలెం వైద్యాధికారులు సుగుణకుమార్, మంచికల మణిశేఖర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,పట్టణకన్వీనరు నూర్జహాన్‌బేగం, జేసీఎస్ కన్వీనర్ గిలమారి చెన్నారెడ్డి, యక్కలి శేషగిరిరావు, కె.సుబ్బారావు, కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు, రబ్బానీ, జాకీర్, మందలపు శ్రీనివాసులురెడ్డి, గూడూరి వినోద్, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు

లాభసాటిగా చిరుధాన్యాల సాగు

తాళ్లూరు (ముండ్లమూరు): రైతులకు చిరుధాన్యాల సాగు లాభసాటిగా ఉంటుందని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. వ్యవసాయశాఖ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సోమవారం నాగంబొట్లపాలెంలో ఆయన పర్యటించారు. వరికి ప్రత్యామ్నాయ పంటలుగా చిరుధాన్యాలు సాగుచేసుకోవాలన్నారు. ప్రస్తుతం 40 శాతం మాత్రమే బోర్ల కింద వరి సాగు చేపట్టారన్నారు. సాగర్‌లో నీరు తక్కువగా ఉండటం, బోర్లలో సైతం నీరు అందుబాటులో లేకపోవడం వలన రైతులు ప్రత్యామ్నాయ పంటలైన చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయన వెంట వీఏఏ శ్రీను, రైతులు పాల్గొన్నారు.


వరి రైతులకు సూచనలిస్తున్న ఏఓ ప్రసాదరావు

18 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు

ఒంగోలు టౌన్: ఈ నెల 18 నుంచి 27వ తేదీ వరకు గణపతి నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు సీతారాంపురం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం స్వామివారికి వేదోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక మండపం నిర్మాణానికి భూమి పూజ చేశారు. గణపతి ధ్వజం ఎగురవేశారు. ఆలయ పురోహితులు బరూరి శ్రీరామశర్మ నేతృత్వంలో ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. అనంతరం నవరాత్రి మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాకటి వెంకటేష్, కమల్ చౌదరి, శిఖాకొల్లి నారాయణ, వెంకటేష్, రాజు, స్వామి, నవీన్, సక్కా శివప్రసాద్, ధనిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

మంత్రి చొరవతో శాశ్వత సమస్యలు పరిష్కారం


బాగు చేసిన పొలాలకు వెళ్లే రోడ్డు


గ్రామాల్లో నూతనంగా వేసిన విద్యుత్ తీగలు

పుల్లలచెరువు: రాష్ట్రపురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చొరవ చూపడంతో ఎర్రపాలెంలో శాశ్వత సమస్యలు పరిష్కారమయ్యాయి. ఇటీవల మండలంలోని పిడికిటివానిపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంత్రి సురేష్ నిర్వహించారు. ఆ పంచాయతీలోని ఎర్రపాలెంలో గ్రామస్తులు మంత్రితో విద్యుత్ తీగలు బాగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, అవి మార్చకపోతే ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని, గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు పొలాలకు వెళ్లె రహదారిని పక్క పొలాలు వారు ఆక్రమించారని, రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. స్పందించిన మంత్రి ఇరు శాఖల అధికారులను పిలిచి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడంతో సోమవారం ఆ రెండు పనులు పూర్తి చేసి గ్రామస్తులకు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలను తెలిపారు. పనులను సర్పంచ్ మస్తాన్‌రెడ్డి పర్యవేక్షించారు.

శేషయ్యను పరామర్శించిన బూచేపల్లి

దర్శి: అనారోగ్య కారణంతో బాధపడుతున్న మండలంలోని చందలూరు వైఎస్సార్ సీపీ నాయకుడు శింగంశెట్టి శేషయ్యను జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అడ్డగిరి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలదిమ్ము రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


శేషయ్యను పరామర్శిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

వైభవంగా కన్నయ్య కళ్యాణం

కురిచేడు: శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రుక్మిణీ సత్యభామా సమేత శ్రీకృష్ణుని కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణపీఠం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయ పూజారి నారాయణం వెంకటేశ్వర్లు భక్తులచే కళ్యాణ తంతు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు నివేదించారు. అనంతరం ఉత్సవాలకు హాజరయ్యే వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు ఏర్పాటు చేసిన గేమ్స్ ఆసక్తిగా సాగాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పురావూరి కిశోర్, జవ్వాజి సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.


కళ్యాణంలో కొలువైన శ్రీకృష్ణస్వామి

న్యాయం బతికే ఉందని సామాన్యునికి అర్థమైంది

- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు


విలేకరులతో మాట్లాడుతున్న టీజేఆర్ సుధాకర్‌బాబు

ఒంగోలు: న్యాయం బతికే ఉందని సామాన్యునికి అర్థమైందని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. సోమవారం రాత్రి స్థానిక జ్యోతి ప్లాజాలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం ద్వారా దొంగలు ఏ స్థాయిలో ఉన్నా ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని అర్థం చేసుకున్నారన్నారు. పీడ విరగడైందని జనం అనుకుంటున్నారని చెప్పారు. టీడీపీ ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు ఒంగోలు నగరంలో జనం ఏమాత్రం స్పందించలేదని, దీనిని బట్టి చంద్రబాబు పట్ల జనానికి ఉన్న అభిప్రాయం ఏమిటో వ్యక్తమవుతోందన్నారు. చిరంజీవి హుందాగా రాజకీయాలు చేసి పక్కకు తప్పుకుంటే పవన్ కళ్యాణ్ మాత్రం దొంగకు అండగా నిలబడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో వెంకటాయపాలెంలో పెరుగన్నం తిని చంద్రబాబు భూకబ్జాలకు పాల్పడ్డాడని విమర్శించిన పవన్ కళ్యాణ్‌కు ఇప్పుడు అదే చంద్రబాబు ఎలా దొరలా కనిపిస్తున్నారని ప్రశ్నించారు. సీపీఐ, సీపీఎంలు అంటే జనాలకు కాస్త గౌరవం ఉండేదని కానీ నేడు చంద్రబాబు అరెస్ట్ తర్వాత వారి స్పందన చూస్తే నైతిక స్థాయిని దిగజార్చుకున్నారన్నారు.

న్యాయంపై సామాన్యునికి భరోసా

- దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


మీడియాతో మాట్లాడుతున్న మద్దిశెట్టి వేణుగోపాల్

ఒంగోలు: సామాన్యునికి న్యాయం జరుగుతుందని భరోసా లభించిందని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. సోమవారం రాత్రి ఒంగోలులో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్రమాలకు పాల్పడిన చంద్రబాబును రిమాండ్కు పంపడం ద్వారా సామాన్యునికి న్యాయం జరుగుతుందన్న భరోసాను తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో పెద్ద పెద్ద లాయర్లను తెప్పించిన చంద్రబాబు తప్పులు చేయబట్టే జైలుకు వెళ్లారన్నారు. ప్రజాధనాన్ని దోచుకుంటే ప్రభుత్వం ఉపేక్షించదని, ఈ కేసులో చంద్రబాబుకు రిమాండే కాదని, శిక్ష కూడా పడుతుందని చెప్పారు.